## జులై మొదటి వారంలో

# ఇంజనీరింగ్ కౌన్సెలింగ్




- ఆగస్టు 14 లోపు సీట్ల భర్తీ ప్రక్రియ పూర్తి
- అనధికార విద్యా సంస్థల్లో విద్యార్థులు చేరొద్దు
- అనుమతి లేకుండా కొన్ని విద్యా సంస్థలు
- ఇప్పటికే నోటీసులు జారీ చేశాం
- బీ కేటగిరి సీట్ల అంశంపై ఇంకా స్పష్టత రాలేదు
- ప్రభుత్వానికి లేఖ రాశాం
- సిలబస్ మార్పుపై కసరత్తు చేస్తున్నాం
- ఉన్నత విద్యామండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి వెల్లడి

**హైదరాబాద్, ఆంధ్రప్రభ బ్యూరో** : [illegible] మంది ఇంజనీరింగ్ విద్యార్థులకు అలర్ట్ చేస్తూ తెలంగాణ ప్రభుత్వం కౌన్సెలింగ్‌పై కీలక అప్ డేట్ ఇచ్చింది. వచ్చే నెల (జూలై) మొదటివారంలో వివిధ విభాగాల్లో ఇంజనీరింగ్ సీట్ల భర్తీ కోసం కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ వి.బాలకిష్టారెడ్డి వెల్లడించారు. ఆగస్టు 14 లోపు అన్ని వివిధ విశ్వవిద్యాలయాల పరిధిలో ఉన్న అన్ని ఇంజనీరింగ్ కాలేజీల్లో ప్రక్రియను పూర్తి చేస్తామని తెలిపారు. ఆలోపే తరగతులు ప్రారంభిస్తామని పేర్కొన్నారు. అనధికార విద్యా సంస్థల్లో విద్యార్థులు చేరుతున్నారని అప్రమత్తం చేశారు. ఈ సందర్భంగా మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. రాష్ట్రంలో నాలుగు విద్యా సంస్థలు అనుమతి లేకుండా నడుపుతున్నాయని, ఆ నాలుగు విద్యా సంస్థలకు లీగల్ నోటీసులు ఇచ్చామ్న ➪ 3వ పేజీలో...



# ఇంజనీరింగ్ కౌన్సెలింగ్

(మొదటిపేజీ తరువాయి)

తెలిపారు. నెక్స్ట్ వేవ్, నైట్ ఎక్స్‌పెర్ టెక్, లీప్ స్టార్ట్, ఇంటెల్లిపాత్ సంస్థలకు నోటీసులు ఇచ్చామని చెప్పారు. ఈ నెల 13వ తేదీ వరకు వివరణ కోసం గడువు ఇచ్చినట్లు తెలిపారు. డీమ్డ్ వర్సిటీలతో ఒప్పందం చేసుకున్నట్లు విద్యా సంస్థలు తెలుపుతున్నాయని, ఇది నిబంధనలకు విరుద్ధమని విద్యామండలి ఛైర్మన్ వి.బాలకిష్టారెడ్డి మండిపడ్డారు. చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తూ ఆ నాలుగు సంస్థలకు లీగల్ నోటీసులు పంపించామన్నారు. ఇంజనీరింగ్ విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేస్తున్నారని, ఈ విషయాన్ని తాము గుర్తించామని పేర్కొన్నారు. డీమ్డ్ యూనివర్సిటీల అంశం కోర్టు పరిధిలో ఉందని చెప్పారు. బీ కేటగిరి సీట్ల అంశంపై ఇంకా స్పష్టత రాలేదని. ఈ విషయంలో ప్రభుత్వానికి లేఖ రాశామన్నారు. సిలబస్ మార్పుపై కసరత్తు చేస్తున్నట్లు తెలిపారు. కోర్సుల ఎంపికపై విద్యార్థులకు హెల్ప్ లైన్ ఏర్పాటు చేస్తామన్నారు. ఉన్నత విద్యామండలిలో సంస్కరణలపై ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామన్నారు. "సిలబస్ మార్పుపై కసరత్తు చేస్తున్నాం. కోర్సుల ఎంపికపై విద్యార్థులకు హెల్ప్‌లైన్ ఏర్పాటు చేస్తాం. ఉన్నత విద్యామండలిలో సంస్కరణలపై ప్రభుత్వానికి ప్రతిపాదించాం" అని బాలకిష్టారెడ్డి తెలిపారు. ఇదిలా ఉంటే, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఏప్రిల్ 29 నుంచి మే 4 వరకు జరిగిన ఈఏపీ సెట్ ఆన్‌లైన్ పరీక్ష ఫలితాలు మే 11వ తేదీన విడుదలయ్యాయి. ఎప్ సెట్ ఫలితాల్లో ఇంజనీరింగ్ విభాగంలో 73.29 శాతం ఉత్తీర్ణతతో 1,51,779 మంది విద్యార్థులు క్వాలిఫై కాగా అగ్రికల్చర్-ఫార్మా విభాగంలో 87.82 శాతం ఉత్తీర్ణతతో 71,309 మంది విద్యార్థులు ఎంపికయ్యారు.

# ఈ సారి ఎప్‌సెట్ మాక్ కౌన్సెలింగ్

హైదరాబాద్, జూన్ 10 (నమస్తే తెలంగాణ) : బీటెక్ కన్వీనర్ కోటా సీట్ల భర్తీపై తెలంగాణ ఉన్నత విద్యామండలి కీలక నిర్ణయం తీసుకున్నది. ఈ సారి నుంచి ఎప్‌సెట్‌లో మాక్ కౌన్సెలింగ్ నిర్వహించాలని నిర్ణయించింది. జోసా తరహాలో ఎప్‌సెట్‌లో మాక్ కౌన్సెలింగ్ నిర్వహిస్తామని ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి తెలిపారు. ఈ విధానంలో తొలుత మాక్ సీట్ అలాట్‌మెంట్ చేస్తారు. విద్యార్థులకు ఏ కాలేజీలో సీటు వచ్చిందో ఎస్ఎంఎస్ ద్వారా తెలియజేస్తారు. ఆ తర్వాత ఏమైనా మార్పులు చేసుకునే అవకాశం ఇస్తారు. చివరగా ఫైనల్ సీట్ అలాట్‌మెంట్ చేస్తారు. జూలై మొదటి లేదా రెండో వారంలో ఎప్‌సెట్ వెబ్ కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదల చేస్తామని బాలకిష్టారెడ్డి తెలిపారు.